**ఏపిజిఎల్ఐ ప్రీమియం 20% వరకు తగ్గింపు అనుమతి ఉత్తర్వు**

## ప్రభుత్వ బీమా శాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

**మెమో నం.03/సాధారణ-II/2005-06/2009-10/2015-16** **తేది.16.03.2016**

**విషయం:** బీమా – 2015 రివైజ్డ్ పే స్కేల్స్ ప్రకారము మూల వేతనంపై 20% వరకు ప్రీమియం తగ్గింపు చేయుచున్న ప్రతిపాదనలు ఆమోదించుట – ఉత్తర్వులు జారిచేయుట – గురించి.

**నిర్ధేశము:** 1. ప్రభుత్వ ఉత్తర్వుల నం.26 ఆర్థిక మరియు ప్రణాళిక (ఆ.వి.పరిపాలన-II)శాఖ; తేది.22.02.1995.

2. ఈ కార్యాలయ మెమో నం.12/సాధారణ/1986- 87; తేది.09.05.1995.
3. ఈ కార్యాలయ మెమో నం.03/సాధారణ/2005- 06; తేది.16.05.2006.
4. ఈ కార్యాలయ మెమో నం.03/సాధారణ/2005-06 /2009-10; తేది.05.06.2010.
5. ఈ కార్యాలయ మెమో నం.03/సాధారణ/2005-06 /2009-10; తేది.17.08.2010.
6. మెమో నం.19/జనరల్/మిస్ లేనియస్/ 2013-13; తేది.28.06.2012.
7. ఈ కార్యాలయ మెమో నం.03/సాధారణ-I/2209373/2015-16; తేది.17.11.2015, తేది. 16.03.2016.
8. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య జిఓ ఎంఎస్ నం.199; ఆర్థిక (పరిపాలన-II) శాఖ, తేది.30.07.2013.
9. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య జిఓ ఎంఎస్ నం.36; ఆర్థిక (DI&IFI) శాఖ, తేది.05.03.2016.

***

1. జిల్లా బీమా అధికారుల దృష్టిని పై విషయమునకు తీసుకొని వస్తూ తెలియజేయునది ఏమనగా నిర్ధేశము (1) మరియు (2) నందు ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి 2015 రివైజ్డ్ పే స్కేల్స్ ప్రకారము మూలవేతనంపై 20% వరకు నెలసరి ప్రీమియం తగ్గింపు చేయుచూ, ప్రతిపాదనలు సమర్పించినచో అట్టి ప్రతి పాదనలు క్రింద తెలియజేసిన సూచనలకు లోబడి ఆమోదించ వలసినదిగా తెలియజేయడమైనది.
2. పాలసీదారుల బీమా మొత్తము రూ.5 లక్షలు మించినచో (అన్ని పాలసీలు కలుపుకొని) అట్టి పాలసీదారులు ప్రధాన కార్యాలయ స్థాయిలో వున్నచో సివిల్ సర్జన్ మరియు మండల స్థాయిలో వున్నచో అసిస్టెంట్ సివిల్ సర్జన్ నుండి గుడ్ హెల్త్ సర్టిఫికెట్ పొంది ప్రతిపాదనతోపాటు సమర్పించినచో అట్టి ప్రతిపాదనలను నిబంధనల ప్రకారము ప్రాసెస్ చేయవలసిందిగా ఆదేశించడ మైనది.
3. ఈ విషయంలో జిల్లా బీమా అధికారులకు తెలియజేయునది ఏమనగా గుడ్ హెల్త్ సర్టిఫికెట్‌తోపాటు ఉద్యోగి గత 3 సం॥ల కాలములో వైద్య కారణములపై వినియోగించిన సెలవులకు సంబంధించి సెలవు వివరములు (సర్వీస్ రిజిష్టరులోని నకలు ప్రతులను) మరియు ఏ వైద్య కారణాలవల్ల సెలవులు వినియోగించి నారో సంబంధిత డిడిఓ / అధికారిచే ధృవీకరించి అట్టి ధృవీకరణ పత్రమును మరియు మెడికల్ సర్టిఫికెట్‌ల యొక్క జిరాక్సు ప్రతులను ప్రతిపాదన ఫారములతోపాటు పంపవలసినదిగా పాలసీదారులకు తెలియజేయవలసినదిగా సూచించడమైనది.
4. ప్రతిపాదకుల వయస్సు 40 సం॥లు దాటి బీమా మొత్తం 10 లక్షలు దాటి (అన్ని పాలసీలు కలుపుకొని) ఉన్నప్పుడు తప్పనిసరిగా నిర్దేశిత ఫారం నం.7 మరియు 8నందు ప్రధాన కార్యాలయంలో వున్నచో ప్రభుత్వ జిల్లా వైద్యాధికారి / సివిల్ సర్జన్ మరియు మండల స్థాయిలో వున్నచో ప్రభుత్వ మండల వైద్యాధికారి / అసిస్టెంట్ సివిల్ సర్జన్ నుండి వైద్య ధృవీకరణ పత్రంతో పాటు ప్రతిపాదన పత్రములు సమర్పించవలసిందిగా సంబంధిత డిడిఓ వారికి తెలియజేయవలయును.
5. అంగవైకల్యంగల ప్రతిపాదకుల నుండి స్వీకరించిన ప్రతిపాదనలను నిర్ధేశము 6నందలి ఉత్తర్వుల ప్రకారము ప్రాసెస్ చేయవలసినదిగా సూచించడమైనది.
6. 100% దృష్టిలోపం వున్న ప్రతిపాదనల నుండి స్వీకరించిన ప్రతి పాదనలను నిర్ధేశము 7నందలి ఉత్తర్వుల ప్రకారము చర్యలు తీసుకొనవలసిందిగా ఆదేశించడమైనది.
7. అన్ని జిల్లా బీమా అధికారులకు తెలియజేయునది ఏమనగా చందా దారుల మూలవేతనంపై 20% ప్రీమియం చెల్లించుటకు అవకా శము వున్నట్లు తెలియజేస్తూ, జిల్లాలోని ఉద్యోగ సంఘాల నాయకు లకు పై వివరములు లేఖల ద్వారా తెలియపరచవలసినదిగా ఆదేశించడమైనది.
8. వైద్య సెలవులు ఎక్కువగా వాడుకొనిననూ, లేక ప్రాణాంతక వ్యాధులతో సెలవు వాడుకొనిననూ, ఆ విధమైన ఫైలు మాత్రమే బీమా నిర్దేశాలయమునకు సూచనల కొరకు పంపవలసినదిగా కోరడమైనది.
9. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య జిఓ ఎంఎస్ నం.36; ఆర్థిక (DI&IFI) శాఖ, తేది.05.03.2016 ప్రకారము కంప్యూటర్‌నందు మార్పులు జరుగుచున్నవి, తదనంతరం ప్రతిపాదనలపై తగు చర్యలు తీసు కొనవలసిందిగా ఆదేశించడమైనది.
10. జిల్లా బీమాధికారులుపై సూచనలకు తప్పనిసరిగా పాటించవలసిన గాను మరియు మీ కార్యాలయ సిబ్బందికి తెలియజేయవలసి నదిగా ఆదేశిస్తూ, ఈ మెమోను మీ కార్యాలయములో స్వీకరించ గానే స్వీకృతి రశీదు పంపవలసినదిగా కోరడమైనది.

బీమా సంచాలకులు (పూ.అ.బా)

జిల్లా బీమాధికారి
జిల్లా బీమా కార్యాలయము